# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు        చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 01 జనవరి 2025

Digital Edition


## సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునఃవ్యవస్థీకరణ



ప్రజా గొంతుక డెస్క్ ప్రజలకు మరింత మెరుగైన సేవల కోసం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునఃవ్యవస్థీకరణ చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తున్నట్లు, మొదటి దశలో నాలుగు జిల్లాల్లో నిర్మాణ చేపట్టనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. గచ్చిబౌలిలో మోడల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వతంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తామన్నారు. అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొదటి దశలో సంగారెడ్డి, పటాన్ చెరువు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ లో నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు




## 5 వేల నోట్ ఫేక్ న్యూస్

ప్రజా గొంతుక డెస్క్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 5,000 (ఐదు వేల) నోటును ప్రవేశపెడుతున్నట్లు పేర్కొంటూ ఎక్స్ పోస్ట్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. వైరల్ పోస్ట్ ఉద్దేశించిన 5,000 నోటును ప్రదర్శించింది, ఇది విస్తృతమైన ఊహాగానాలను రేకెత్తించిందిచాలా మంది వినియోగదారులు 5,000 నోటును (5000 ఫేక్ నోట్) త్వరలో విడుదల చేయబోతున్నారని సూచించే పోస్ట్‌లను షేర్ చేస్తున్నారు. అయితే, అటువంటి చర్య గురించి ఆర్‌బిఐ ఎటువంటి అధికారిక ధృవీకరణను విడుదల చేయలేదు. 5000 భారతీయ రూపాయి నోటు ఉనికికి సంబంధించిన వాదనలు పూర్తిగా నకిలీవని గమనించాలి. 2014లో, 5,000 నోటును లాంచ్ చేస్తున్నట్లు వచ్చిన నివేదికలు అవాస్తవమని ఆర్బీఐ స్పష్టం చేసింది.

## ఎస్‌సి వర్గీకరణపై భిన్నాభిప్రాయాలు



ప్రజా గొంతుక డెస్క్ షెడ్యూల్ కులాల వర్గీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం కలెక్టరేట్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన వివిధ కుల సంఘాల నాయకుల నుండి అభిప్రాయాలు, వినతులు స్వీకరించారు.తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, జాతీయ, రాష్ట్ర స్థాయి, ఉమ్మడి గుంటూరు జిల్లాల షెడ్యూల్ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు అర్జీలు అందజేశారు. తమ అభిప్రాయాలను కమిషన్‌కు తెలియజేశారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశంపై అర్జీలు అందించడానికి వచ్చిన వికలాంగుల వద్దకు రాజీవ్ రంజన్ మిశ్రా నేరుగా వెళ్లి అర్జీలు స్వీకరించారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశానికి సంబంధించి మొత్తం 124 అర్జీలు వచ్చాయి. మాల మహానాడు చెందిన వారు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్‌సిలంతా ఐక్యంగా ఉండాలంటే వర్గీకరణ చేయకూడదన్నారు. వర్గీకరణ జరిగితే అంతరాలు పెరుగుతాయని కమిషన్‌కు విన్నవించారు. ఎస్‌సిల మధ్య ఎప్పుడూ ఐక్యత లేదని, మాదిగలు గత 50 ఏళ్లుగా రిజర్వేషన్లు పొందలేక నష్టపోయారని మందకృష్ణ మాదిగ వివరించారు. ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. అయితే, గుర్తింపులేని అనేక కులాల స్థితిగతులపై కూడా అధ్యయనం చేయాలని కోరారు.

## కేటీఆర్ వ్యాఖ్యలు చాలా బాధాకరం



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ గారు చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరం అని ఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజు అన్నారు.సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదని అందరికీ తెల్సిందే. తెలుగు చిత్ర పరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల తెలుగు చిత్ర పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పయనంలో తెలుగు చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కాంక్షించారు.హైదరాబాదును గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్ గా తీర్చదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని తెలుగు చిత్ర పరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించడం జరిగింది.

## రిచెస్ట్ సీఎంగా చంద్రబాబు

ప్రజా గొంతుక డెస్క్

అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక ప్రకారం.. మొత్తం ఆస్తుల విలువ రూ.931 కోట్లతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు భారతదేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచారు.సీఎం చంద్రబాబు చరాస్తుల విలువ రూ.810 కోట్లు కాగా, స్థిరాస్తుల విలువ రూ.121 కోట్లు. రూ. 332 కోట్ల ఆస్తులతో అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ రెండో స్థానంలో, రూ. 51 కోట్ల ఆస్తులతో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మూడో స్థానంలో నిలిచారని నివేదిక హైలైట్ చేసింది.

దేశవ్యాప్తంగా 31 మంది ముఖ్యమంత్రులు ప్రకటించిన మొత్తం ఆస్తులను విశ్లేషించిన ఏడీఆర్ నివేదిక ఏకంగా రూ.1,630 కోట్ల విలువైన ఆస్తులను వెల్లడించింది. వీరిలో నాయుడు, ఖండూ సహా ఇద్దరు నాయకులు కోటీశ్వరులు కావడం గమనార్హం. ముఖ్యమంత్రుల మధ్య ఉన్న సంపద అసమానతలు భారతదేశంలోని రాజకీయ నాయకుల విభిన్న ఆర్థిక స్థితిగతులను నొక్కి చెబుతున్నాయి. చంద్రబాబు నాయుడు యొక్క విస్తారమైన సంపద కుటుంబ యాజమాన్యంలోని వ్యాపారాలు, పెట్టుబడులకు కారణమని చెప్పవచ్చు. ఇక దేశంలో సంపన్న ముఖ్యమంత్రుల్లో సీఎం రేవంత్ ఏడో స్థానంలో నిలిచారు. ఆయన పేరిట రూ.30.04 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని ఏడీఆర్ రిపోర్ట్ తెలిపింది. జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా రూ.55 లక్షలు, కేరళ సీఎం పినరయి విజయన్ రూ.కోటి విలువ గల ఆస్తితో చివరి స్థానాల్లో ఉన్నారు. కేవలం రూ.15 లక్షల ఆస్తితో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ జాబితాలో చివరి స్థానంలో ఉన్నారు.





## 2024 కి వీడ్కోలు 2025 కి స్వాగతం పలుకుతూ నేను మీ సద్దాంహుస్సేన్ వేలేరు మాజీ ఉపసర్పంచ్

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి ప్రసాద్:




నాకు విద్య నేర్పిన గురువులకు నా యొక్క రాజకీయ గురువులకు గౌరవనీయులు పూజ్యులు మేదావులు మిఀతులకు శ్రేయోభిలాషులకు సలహాదారులకు అభిమానులకు రైతన్నలకు సకల కులా కోవిందులకు నా మంచిచెడులు ఆలోచన చేసే నా కుటుంబీకులకు పేరు పేరునా హృదయపూర్వక నమస్కారములు మనం 2024 సంవత్సరం చివరి గంటల్లో ఉన్నాము ఈ ఏడాదిలో నాకు ఏం జరిగిన నా మంచికే జరిగింది అని దృఢమైన నమ్మకంతో విశ్వాసంతో మీతో పాటు మీ కష్ట సుఖాలలో నన్ను సంతోష పరచిన వారందరికీ ధన్యవాదాలు చెప్పాలని మీకు తెలియ పరచడం జరుగుతుంది కొత్త సంవత్సరం 2025 కి స్వాగతం పలుకుతూ ఈ సంవత్సరం మీరంతా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో తులతూగుతూ ఉండాలని భవిష్యత్తులో మీ దీవెనలు నా మీద ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ముందుగా 2025 నూతన సంవత్సర శు భాకాంక్షలు సదామీసేవలో మీ సేవకుడు మీ బిడ్డడు మీ మిత్రుడు సద్దాంహుస్సేన్

## ఆన్లైన్ టాస్క్ జోలికి వెళ్లొద్దు

తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ ఉమెన్స్ వింగ్ కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: (ఎర్రగడ్డ)హైదరాబాద్:డిసెంబర్:31



ఆన్లైన్ టాస్కు ఆడితే డబ్బులొస్తాయంటే నమ్మొద్దు అపరిచిత లింక్స్ క్లిక్ చేయొద్దుఅపరిచిత వెబ్సైట్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దురివార్డ్స్ క్లైమ్ చేసుకునేందుకు ఖాతా వివరాలివ్వొద్దుస్పిన్ వీల్స్, టాస్కు ఆడితే డబ్బులు రావుమీ ఖాతాలు ఖాళీ అవుతాయిసైబర్ మోసగాళ్ల వలలో పడకండిసైబర్ స్మార్ట్ సిటిజన్గా వ్యవహరించండిబానోత్ జ్యోతి నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ ఉమెన్స్ వింగ్ కన్వీనర్



## ఆందోళ్ మైసమ్మ చౌటుప్పల్ మున్సిపల్ ఆటోయూనియన్ అధ్యక్షులు ముత్యాల గణేష్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ ఆందోల్ మైసమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యుసి చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా ముత్యాల గణేష్ అయినందున ఆందోల్ మైసమ్మ లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పాండాల మల్లేష్ గౌడ్ శాలువాతో సత్కరించడం జరిగింది, ముఖ్యఅతిథి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా మాట్లాడుతూ లోకల్ ఆటో యూనియన్ వారు ఎదుర్కొంటున్న సమస్యలు పై పలు సూచనలు చేయడంతో పాటు మీకు ఎలాంటి సమస్యలు ఉన్న ఐ ఎన్ టి యు సి దృష్టికి తీసుకురండి మీ సమస్యలపై మేం పోరాడుతాం అని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాచ కొండ సైదులు ఉపాధ్యక్షులు మారుపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు సేవచేయడం మా అదృష్టం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో 41వ రోజు కార్యక్రమం నిర్వహించిన సాగర్ ప్లైవుడ్ హర్డ్ వెర్ చౌటుప్పల్ గుండెబోయిన లింగస్వామి గురుస్వామి సన్నిధానం లక్కారం నర్సింహా రావు సత్యవతి దంపతులు కుమార్తె సాయి దీప్ దుర్గ సంతోషి గారుల అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది వారికి వారి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు ఆయురు ఆరోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ అయ్యప్ప స్వామినీ మనసారా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులు తొర్పునురి నరసింహ గౌడ్ సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ సొవ్వాజు మల్లేష్ చారి కల్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్ గౌడ్ చెరకు రాము గౌడ్ మారగొని గణేష్ గౌడ్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ ఉప్పగుల శ్రీశైలం పోల్దదాస్ రాజు పాశం భారత్ మేకల అనిల్ మీసాల శ్రీకాంత్ మార్గం శేఖర్ శివయ్య మోహన్ కృష్ణ శివ చారి మాదగోని స్వామి సన్నిత్ చారి అప్పిడి శేకర్ రెడ్డి గంట నరేందర్ తిగుళ్ళ ప్రవీణ్ బాలగొని శ్రీకాంత్ బోస్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 31 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం ఆగర్మియా గుడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లిక్కి జంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఇరుముడి" కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి అయ్యప్ప భక్తులు ఘనస్వాగతం పలికి శాలువా మెమోంటో తో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే అయ్యప్పస్వామి పూజ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాని, స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, ఫ్రంట్ మీడియా ఎలక్ట్రిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ లో తమ సత్తా చాటిన గాగిల్లాపూర్ గండి మైసమ్మ విద్యార్థులు చీఫ్ గెస్ట్ సినీ ఫైటర్ పెటర్ హేన్

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 31





హైదరాబాదులో జరిగిన నేషనల్ లెవెల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 లో గాగిలాపూర్ కి చెందిన విద్యార్థులు రూహి ఈనెల 15 ఆదివారం హైదరాబాద్ యూసఫ్ గూడా లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్ణయించిన గ్రాండ్ మాస్టర్ కంటేశ్వర్ 5 టి హెచ్ నేషనల్ లెవెల్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో గాగిల్లాపూర్ కి చెందిన విద్యార్థులు రూహి ప్రేమ్ కుమార్ బంగారు పతకం సాధించగా సన్నీ సాయి చరణ్ జై సింగ్ కాంస్య పథక%శీ% గండిమైసమ్మకు చెందిన ఫరీసా బంగారు పతకం అక్షయ్ రోహిత్ కృష్ణ కాంసియ పతకం సాధించి సత్త చాటారు ఈ సందర్భంగా విద్యార్థులను గ్రామస్తులు అభినందనలు తెలిపారు మాస్టర్ నరేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు గాగిల్లాపూర్ రూహి మరియు ప్రేమ్ కుమార్ గండి మైసమ్మ కు చెందిన ఫరీసా డిసెంబర్ 15న జరిగిన నేషనల్ లెవెల్ లో ఫస్ట్ ప్లేస్ సాధించి హైదరాబాదులో ఫిబ్రవరి 9 ఫిబ్రవరి 23 జరగబోయే ఇంటర్నేషనల్ లెవెల్ లో సెలెక్ట్ అయినట్టుగా మాస్టర్ నరేష్ తెలిపారు

## జనాభా ప్రకారం రిజర్వేషన్ కేటాయించాలి

బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్నాడు నరేష్ నేత
నూతన సంవత్సర క్యాలెండర్ ని ప్రారంభించిన నరేష్ నేత
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 31 చిక్కిరి.శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులినాగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండరు ను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు పల్నాటి నరేష్ నేత మరియు కమిటీ నాయకులు వెంకటేష్ యాదవ్, ఘనపురం రాజు ముదిరాజ్,కావలి శ్రీకాంత్, క్. శ్రీకాంత్,తిరుమలేష్, సురేష్ యాదవ్, కుమార్ ముదిరాజ్, శివ యాదవ్, శ్రీశైలం నేత, నవీన్ నాయక్, నందు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరం లో ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని, బలహీన వర్గాలకు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ కేటాయించేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని అన్నారు, పార్టీ లకు అతీతంగా అందరూ ఉద్యమం లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు






## వృద్ధ దంపతులకు ఆసరాగా నిలిచిన ఆనంద్ కృష్ణారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 31

వృద్ధాప్యం కారణంగా అనారోగ్యంతో మంచానికి పరిమితం అయిన భర్తతో నానా అగచాట్లు పడుతున్న ఓ వృద్ధిరాలి ఆవేదన విన్న బిజెపి బొల్లారం మున్సిపల్ ప్రెసిడెంట్ కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చలించిపోయారు పింఛను తీసుకునేందుకు వచ్చిన ఆ వృద్ధ మహిళ ఆవేదన విన్న ఆనంద్ కృష్ణారెడ్డి బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ లో నివసిస్తున్న ఆ వృద్ధ దంపతుల ఇంటికి వెళ్ళి పరామర్శించారు అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితం అయిన రామకృష్ణ తో మాట్లాడి ఆయనకు భరోసా ఇచ్చారు ఎలాంటి సమయంలో అయినా తాను ఎల్లవేళలా సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు తక్షణ సాయంగా వారికి ఐదు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించారు అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో తనకు విషయం చేరవేస్తే వాహనం సదుపాయం అలాగే వైద్య సహాయం అందిస్తానని ఆయన ఆ వృద్ధ దంపతులకు హామీ ఇచ్చారు దీంతో తమకు ఒక కొడుకుకన్నా ఎక్కువగా ఆప్యాయంగా పలకరించి తమకు సహకరించడంతో ఆనంద్ కృష్ణారెడ్డిని నిండుమనసుతో దీవిస్తూ ఆయన అందరికి ఇలా సాయం చేయాలని ఆకాంక్షించారు

## గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ తిలక్ బాబు మృతి

సంతాపం తెలిపిన జర్నలిస్టు మిత్రులు
ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట డిసెంబర్ 31




హనుమకొండ జిల్లా శాయంపేట గ్రామానికి చెందిన నవతెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ బాల్నే తిలక్ బాబు(53) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ప్రెస్ మిత్రులు శాయంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భౌతిక దేహాన్ని సందర్శించారు. పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాలేశ్వరం నర్సయ్య, గౌరవ అధ్యక్షులు చల్ల రాజిరెడ్డి, సభ్యులు వేణు, బుచ్చిబాబు, రాజేందర్, వంశీ, రాజు, కృష్ణ, కార్తీక్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్న ఎంపీఓ

విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంవలిగొండ డిసెంబర్ 31 ప్రజా గొంతుక ప్రతినిధి

జడ్పీహెచ్ఎస్ ఉన్నత సంగెం పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతుల కల్పన మరియు నాణ్యతలను మండల పంచాయతీ అధికారి డి కేదార్ ఈశ్వర్ తనిఖీ చేయడం జరిగింది. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని నాణ్యమైన వంట సరుకులను వినియోగించాలని వంటగది మరియు భోజనశాల చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంవిద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని మండల కార్యదర్శి దండగుల మురళీ కృష్ణ అన్నారు.. మంగళ వారం రోజున ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు ..ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి హాజరై స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు.. అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడిందన్నారు విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు... ఈ కార్యక్రమంలో సాగర్, కర్ణాకర్, స్నేహ, నశ్విత, శృతి, అశ్విని, నజ్రిమ్ కీర్తి, భార్గవి, తదితరులు పాల్గొన్నారు...

# పూర్వపు సంవత్సరపు పోకడలు..పుట్టుక

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



మనిషి పరివర్తన క్రమంలోపరిమితులు లేని,పరిచయం లేని, ప్రపంచంపోకడలపై అవగాహన లేని,హద్దులను నిర్ణయించుకున్నావ్యవస్థలోకి, పాటించినఅలవాట్లను, విధించుకున్నా,నియమాలను, బేరిజు వేసుకున్నా ,బాల్యమంతబాహ్య ప్రపంచపు పోకడలనుబతుకు చిత్రంపైపునాధులను, అలవర్చుకోవడం,భూమిని యూనిట్ గా తీసుకొనిపరిభ్రమించే అవర్ధనాన్నిఆసరాగా నిర్ణయించిన కాలపులెక్కలలో సంవత్సరపుపదం విలువ ఎక్కువే సమాజపు జాడలో: సంఘ జీవి పోకడలనుసంఘములోని పాత్రనులెక్కించడంలో తనకుతానే వేసుకునే కొలమానంనిర్దిష్టమిమది నియమమైనదిపరితపించిన విషయాలపైఫలితాలు మక్కువతోనుపరిస్తుతుల వల్ల కలిగేనిర్ణయలపై వుద్భవించేఆలోచనలు వున్నతమైనవిగాగతించిన నిర్ణయంపైప్రకృతి పరంగా ప్రభుత్వాపరంగ పరిశీలకువచ్చే భినమైన విషయం లోబుద్ధిగా నేర్చుకున్నావ్యక్తిగతంగా వ్యవస్థా పరంగాసానుకులమైన సానుకులేతర సంఘటనలసరిదిద్దుకోవటంలోసాగినా నవలోసహచరులనుజి నౌవా ఆనవాళ్ళనునీట్టి అలలకుఅలవాటు పడేతత్వంలో తురుపుముక్కల వ్యవహారించినతీరు ప్రకృతే ప్రశంసించేలాప్రయాణపు తీరుతీరం దాటి అంచులుచేరే అలవాటుపైఅర్ధమైన తీరునునిష్కలంగా నిస్వర్ధంగానీ జన్మపై ముద్ర వేసినముగిసిన సంవత్సరపుతీపి కబురులనుఅనుభవించిన అంశలనుఅస్త్రాలుగా సాగుతున్న ముంగిట అడుగెడుతున్నకాలచక్రంలో :రాబోయేజికాలపు మెరుగైనపద్ధతి కల ప్రపంచపు పోకడలకుపడుతున్న అడుగులనుప్రత్యక్షపు జాడలనువివరించిన వివరణలువినమ్రముతో మీ ముందుకునిర్ణయించిన నియమాల పధాలనునిర్ణయాల ఆలోచనలుసంక్లిష్టమైన తీరులసంక్షోబం లోని సమయంసరిగమ రాగాలనుసచ్చిలతా సంభ్రమల సవ్వడినిరాగాల తొట్టెలోపాదాల పట్టికనుఆకాశంలో ఎగిరే పక్షిలాబ్రతుకు సంద్రాన్నిబిన్నమైన బావజాలం తోతారతమ్యాలు లేనినిత్యం నధులలోప్రవహించే తీరులసంకోచంలోని సమయంసరిగమ రాగాలనుస్వార్ధం లేని సొగసైనచెట్టుల తోడునువిలువైన పువ్వుల పరిమళాన్నిపండులా తీపిదనాన్నిప్రతి పౌరుడు సాగర్వంగాజీవించే సంద్రముఅనవాళ్లు అనుభవరూపంలోకాలచక్రంలో నిర్ణయించిన

2025 సవత్సరపు సొగసును సగటు పౌరులుగా సాగుధం!! సాగుధం!! రేఖల ప్రభాకర్, డిఈఈ...

# మన పండుగ ఉగాది... విదేశీ పండుగ జనవరి 1 దండగ

హిందూ సంప్రదాయాన్ని కాపాడుదాం సంస్కృతి సంప్రదాయం ఆరోగ్యం అందించే మన ఉగాది పండుగ

తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 31





ప్రతి హిందువుకు ఉగాది పండుగ తో హిందూ కొత్త సంవత్సరం ఆరంభం ఉగాది స్వదేశీ తెలుగు సంవత్సరం మన ఉగాది పకృతి మరియు కాలంలో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది ఖగోళ శాస్త్రం పరంగా నిర్ణయించే మన యుగాది (ఉగాది)... హిందువులకు కొత్త సంవత్సరం ప్రారంభం సంస్కృతి సంప్రదాయం మరియు ఆరోగ్యం అందించేది మన ఉగాది పచ్చడి సేవనం విదేశీ ఆంగ్ల సంవత్సరం జనవరి 1 కేవలం అర్ధరాత్రి తేదీ మార్పు కాలంలో మార్పు ఉండదు కేవలం శాసనం దారం నిర్ణయించిన తేదీ అనారోగ్యం తెచ్చే అలవాటు ఉదాహరణ:- అర్ధరాత్రి తినడం తాగడం మరియు ఇతర చెడు అలవాట్లు యొక్క ఆంగ్ల సంవత్సర దినోత్సవం వల్ల వచ్చేది ఆంగ్ల సంవత్సరం వద్దు.... ఉగాది పకృతి పండుగ

# జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కి కొత్తగూడెం జర్నలిస్టుల వినతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నకిలీ రిపోర్టర్ల పై చర్యలు తీసుకోవాలి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రిపోర్టర్లమంటూ చలామణి అవుతున్న నకిలీలపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కి కొత్తగూడెం జర్నలిస్టులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఇటీవల కాలంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు ఇతర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు యూట్యూబ్, పిడిఎఫ్,నాన్ రికగ్నైజ్డ్ పత్రికలు వంటి సామాజిక మాధ్యమాలను అడ్డుపెట్టుకొని రిపోర్టర్లంటూ ముసుగు ధరించి తిరుగుతూవ్యాపారస్తులు,కాంట్రాక్టర్లు,సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పట్ల దృష్టి సారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు జిల్లా ఎస్పీని కోరారు.అదేవిధంగా జిల్లా ప్రెస్ క్లబ్ పేరుతో ఈ నకిలీ విలేకరులు వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ.. ఇకపై నకిలీ రిపోర్టర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.నిజమైన జర్నలిస్టులు ఆధారపురితంగా అవినీతి,అక్రమాలపై వార్తా కథనాలు ప్రచురించి సమాజానికి మేలు చేసేవారని,కానీ కొందరు నకిలీ జర్నలిస్టుల వల్ల అసలైన జర్నలిస్టులకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఇకపై ఎవరైనా అనుమతి లేని యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికల పేర్లతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరికలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఇమంది ఉదయ్ కుమార్,పండుగ రేశ్వంత్,చావా పాపారావు,దాట్ల రవీందర్ నరసింహారావు,ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రైవేటీకరణను ఆపండి.

టీజీయఈఈయు -సిఐటియు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 31:




మెదక్ జిల్లా.తూప్రాన్ సబ్ డివిజన్ ముందు చండీగడ్, ఉత్తర ప్రదేశ్ లో విద్యుత్ రంగాన్ని ప్రవేటికరించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యుత్ రంగా కార్మికులు విరోచితమైన పోరాటం చేస్తున్నారని వారికి మద్దతు గా %+ఖజుజుఖ%-సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టమని తెలిపారు .ఈ సందర్భంగా %+ఖజుజుఖ-జ×ఖ% యూనియన్ గౌరవ అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రలలో డిస్క%శీ%లను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాని ఆయన అన్నారు. దాదాపు అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా దొడ్డిదారిన ప్రైవేటీకరించే ప్రయత్నాలు ఉప%శీ%దకున్నాయన్నారు. పవర్ గ్రిడ్ సబ్స్టేషన్లను గంపగుత్తగా ఔట్సోర్సింగ్ చేయమని ఆదేశాలు జారీ అయ్యాయి అన్నారు. 2003 విద్యుత్ చట్టానికి బలవంతంగా మార్పులు చేయడానికి ప్రయత్నించినప్పుడు కూడా చండీగఢ్ విద్యుత్ రంగా కార్మికులు సమరశీలంగా పోరాడారు అన్నారు. చండీగడ్ విద్యుత్ రంగం2019-20 365 కోట్లు,20-21 లో 225 కోట్లు 21-22 లో 261 కోట్ల రూపాయల లాభాలు సంపాదించిన ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తింపు పొందిందని అన్ని విధాలా అత్యుత్తమ సామర్థ్యం కలిగిన చండీగఢ్ విద్యుత్ సంస్థను కారు చౌకగా 174 కోట్ల కు వేలం పాట పెట్టారు అన్నారు. సమ్మె చేస్తున్న విద్యుత్ కార్మికుల పోరాటాన్ని నిరుగార్చడానికి అధికార యంత్రాంగం పోరుగున ఉన్న పంజాబ్, హర్యానా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుశిక్షితులైన కార్మికులను ప్రత్యామ్నాయంగా పంపమని కోరింది అన్నారు. ఈ మూడు రాష్ట్రాల్లోని విద్యుత్ కార్మిక సంఘాలు చండీగఢ్ విద్యుత్ కార్మికుల పోరాటం విచ్చినం చేయడానికి తమ రాష్ట్ర కార్మికులను బలవంతంగా పంపడానికి ప్రయత్నిస్తే తాము కూడా సమ్మె లోకి వెళ్తామని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించి కార్మిక వర్గా ఐక్యతను చాటాయి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం దక్షిణ హైదరాబాద్ సర్కిల్ విద్యుత్ పంపిణీ సేవాలను ఆధాని గ్రూప్ కు కట్టబెట్టడానికి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు కార్మికులు ఆందోళనలు చేపట్టారు అన్నారు.2000 స%శీ%"లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జరిగిన విద్యుత్ పోరాటం, రామకృష్ణ తదితర బలిదానంతో 24 సంవత్సరాలుగా విద్యుత్ రంగం జోలికి రావడానికి వెనకడుగు వేసింది అన్నారు. ఈరోజు కేంద్రంలోని బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వమే రాష్ట్రాలను ఒత్తిడి చేస్తుందన్నారు. విద్యుత్ చట్టం 2003లో మార్పులు చేయడానికి రెండు సంవత్సరాలుగా చేస్తున్న ప్రయత్నాన్ని కార్మికులు, ప్రజలు నిలవరిస్తున్నారన్నరూ.ఈ నేపథ్యంలోనే విద్యుత్ రంగా పరిరక్షణ కోసం పోరాడుతున్న కార్మికులు. ఇంజనీర్లకు మద్దతుగా ప్రజలు ,కార్మికులు పెద్ద ఎత్తున మద్దతును తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో%+ంజూ౹ఎశ్రీ% కంపెనీ రాష్ట్ర ఉపాధ్యక్షులుస్వామి,శ్రీను, హనుమంతు, రాజు, రామకృష్ణ ,వెంకటేష్,భాగ్యరాజు, నవనీత,విజయ,శోభ తదితరులు పాల్గొన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి

ఉపాధిహామీ జాబ్ కార్డులతో లింక్ పెట్టకుండా అర్హులందరికీ ఇవ్వాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్

వలిగొండ డిసెంబర్ 31 ప్రజా గొంతుక ప్రతినిధి




తమ ఎన్నికల వాగ్దానంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన నేటికీ డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే పథకం విధి విధానాలు ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట్ర కార్యదర్శి. సంఘీశెట్టి క్రిస్టఫర్. లు డిమాండ్ చేసారు.ఇప్పటికైనా భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి వెంటనే 12 వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుమంగళవారం వారం రోజున మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబు కార్డు ద్వారా వంద రోజులు పని చేసిన కుటుంబానికి 12 వేల రూపాయల స్కీముకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని కోరారు. లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలనీ జాబుకార్డుతో సంబంధం లేకుండా వలస కార్మికులకు, కూలి పని చేసుకుని బతికే పేదలందరిని అర్హులుగా ఎంపిక చేయాలని వారు సూచించారు. జాబు కార్డు ఆధారంగా లబ్ధిదారులను గుర్తిస్తామంటే చాలామందికి వివిధ కారణాల చేత జాబు కార్డు లేని పరిస్థితి ఉన్నదని దాని ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయడం అనేది సరికాదని ఈ ఆలోచనను ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పి గ్రామసభలు నిర్వహించి భూమిలేని ప్రతి కూలీని, పేదలను ఈ స్కీంకు ఎంపిక చేయాలని అన్నారు. గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 12 వేల రూపాయల స్కీమ్ అమలు కోసం పారదర్శకతను పాటించాలని డిమాండ్ చేసారు సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,కొండే కిష్టయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గర్దాసు నరసింహ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ద్యానబోయిన యాదగిరి,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, వ్యవసాయకరణ సంఘం నాయకులు వేముల లక్ష్మయ్య, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మైసోళ్ల నరేందర్ వేముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధన త్రయోదశి సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం...

శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో...ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. 31/12/24.




ధన త్రయోదశి సందర్భంగా ఈ రోజు శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ప్రతి మంగళవారం ఆరోగ్య పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాన్ని గడిచిన నాలుగు సంత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని,నేటి అన్నప్రసాదానికి దాతలుగా పార్శి మంజుల శ్రీనివాస్,వారి కుమారులు ప్రగత్,పృథ్వి లు ముందుకు రావడం జరిగిందని వారికి ఆలయ సేవకులు సన్మానం చేసి తీర్థ ప్రసాదాలను అందజేసి అభినందించడం జరిగింది. అన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించాలనుకునే దాతలు ఎర్రం చంద్రశేఖర్ 9849601438 ను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ సేవకులు ఎర్రం విజయ్ కుమార్,సిద్ధంశెట్టి శ్రీనివాస్, దిగంబర్, సంతోష్,వినోద్,స్వరూప చంద్రకళ ఆలయ న్యాయ సలహాదారులు డాక్టర్ బాలు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించాలి.

ఇండ్లులేని పేదలందరికి వెంటనే ఇండ్లు మంజూరి చేయాలి రాజకీయ జోక్యం లేకుండా చూడాలి
సిపిఎం వలిగొండ పట్టణ కమిటి డిమాండ్వలిగొండ డిసెంబర్ 31 ప్రజా గొంతుక ప్రతినిధి.



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామసభల ద్వారానే గుర్తించాలని ఇండ్లు లేని పేదలందరికీ వెంటనే ఇండ్లను మంజూరు చేయాలని ఇండ్ల మంజూరిలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకతను పాటించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ లు డిమాండ్ చేశారు మంగళవారం రోజున వలిగొండ పట్టణంలోని సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అనేకమంది పేదలకు ఇండ్లు లేక సంవత్సరాలకొద్దీ అద్దె ఇళ్లలో నివాసం గడుపుతున్నారని వారందరికీ ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేసారుఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభ నిర్వహించి గ్రామసభలో ఎంపిక చేయాలని ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా నిరుపేదలకు లబ్ధి చేకూరే విధంగా పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు పట్టణంలో నిలిపివేసిన రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించి డివైడర్స్ ను ఏర్పాటు చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సీసీ రోడ్లను నిర్మాణం చేయడం వల్ల సంవత్సరం గడవకముందే రోడ్లు పగుళ్లు ఏర్పడ్డాయని నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ పై ఉదాసీనంగా వివరించిన మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణంలో మిగిలిపోయిన సిసి రోడ్లను పూర్తిచేయాలని 65 సంవత్సరాల నిండి అర్హులైన వారందరికీ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి నానచర్ల రమేష్,నాయకులు కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య,ధ్యానబోయిన యాదగిరి,అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విద్యా వ్యాపారీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు
వలిగొండ డిసెంబర్ 31 ప్రజా గొంతుక ప్రతినిధి.



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ కళాశాలల్లో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాలల అధ్యక్షులు ఎండీ జెర ఫాతిమా, ఏసోబులు జండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయనం- పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో , ముందుకు పోతుందని తెలిపారు.విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మైసోల్ల నరేందర్ ఎండీ ఫర్దిన్ కళాశాల కార్యదర్శులు సాయి మనిదీప్ రెడ్డి, వేముల లక్ష్మణ్, వినయ్, ప్రసాద్,ప్రశాంత్, కార్తీక్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడకు ఎస్పీ స్థాయి అధికారిని నియమించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: డిసెంబర్:31



జిల్లా సాధన సమితి జిల్లా ఏర్పాటుకు అవసరమైన అన్ని అర్హతలు,అవకాశాలు వున్న మిర్యాలగూడ జిల్లా కాలేదని జిల్లా ఏర్పాటు ఉద్యమంతో జిల్లా స్థాయి హెూదగా గుర్తించి ఐఏఎస్ అధికారిని నియమించారని దాంతో దాదాపు అన్ని సమస్యలు ఇక్కడే పరిష్కారం అవుతున్నాయని శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఐపీఎస్ అధికారిని సైతం నియమించాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు మారం శ్రీనివాస్,మాలోథ్ దశరథ్ నాయక్ లు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం కొత్త సంవత్సరం దృష్టిలో పెట్టుకొని విలేఖర్లతో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోనే జిల్లా ఏర్పాటు సందర్భంగా అన్యాయానికి గురైన మిర్యాలగూడ ప్రత్యేక ప్రాంతంగా గుర్తించి అధికారులు నియమాకంతో పాటు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. విస్తృత పరిధి,వివిధ సమస్యలు నెలకొన్న మిర్యాలగూడలో ఎస్పీ స్థాయి అధికారి నియామకం మూలంగా అందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు.దేవరకొండ వంటి ప్రాంతాలలో ఎఎస్పీ స్థాయి అధికారికి నియమించారని మిర్యాలగూడలో ఎస్పీ స్థాయి అధికారి నియామకం చేయాలని సూచించారు. తద్వారా ప్రజలు తమ సమస్యకు ఇక్కడే చెప్పుకునే అవకాశం ఏర్పడుతుందని,పరిపాలన సౌలభ్యం ఏర్పాటుతో పాటు ప్రజల వ్యయ ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాలకు వెళ్లే భారం తగ్గుతుందని చెప్పారు.సమావేశంలో జిల్లా సాధన సమితి నాయకులు దాసరాజు జయరాజు, కోలా సైదులు,అంజయ్య, కుక్కల సతీష్ గౌడ్, జోసెఫ్,నగేష్, శ్రీధర్ ,మురళీ, సైద నాయక్,ఉషనాయక్,తదితరులు పాల్గొన్నారు.

## తిలక్ బాబు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ప్రముఖులు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 31



హన్మకొండ జిల్లా శాయంపేట మండలం నవ తెలంగాణ పాత్రికేయుడు బాల్నే తిలక్ బాబు(53)గత అర్ధరాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.కాగా దివంగత తిలక్ బాబు పార్థివ దేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు, వరంగల్ వాయిస్ డిజిటల్ ఈవెనింగ్ ఎడిషన్ ఎడిటర్ గద్దం కేశవమూర్తి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత, మన తెలంగాణ స్పెషల్ కరస్పాండెంట్, %ఖఔజీ(×జీఖ%) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ,%ఙఒఖ% (143) రాష్ట్ర నాయకుడు లెనిన్, నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ దయాసాగర్, సీనియర్ జర్నలిస్ట్ సోమ నరసయ్య, %×జీఖ% నాయకుడు మధు, గుంటి విద్యాసాగర్, తాసిల్దార్ సత్యనారాయణ, సీఐ రంజిత్ రావ్, ఎస్ఐలు పరమేశ్వర్ ,ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు వార్త దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి చెరుకు వేణు ప్రసాద్, వన్ ఇండియా వరంగల్ జిల్లా ప్రతినిధి బండారి ప్రమోద్ కుమార్, శాయంపేట మండల మాజీ ఎంపిపి, వేజ్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్ తదితరులు పూలు సమర్పించి నివాళులు అర్పించారు.బాల్నే తిలక్ బాబు మృతి పట్ల వారు సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నిరుపేదలకు సంవత్సరానికి 12 వెలు వెంటనే ఇవ్వాలి
## బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 31



నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ప్రతీ నిరుపేదకు సంవత్సరానికి 12 వెలు ఇవ్వాలని నర్సంపేట రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండు చేశారు. మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రాజపల్లి గ్రామం లో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో లిమండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ప్రతీ నిరూపెదకు సంవత్సరానికి 12 వెలు ఇస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయ్యిన కూడా 12 వెలు ఇవ్వకుండా నిరుపేదలను మోసం చేసింది అన్నారు.ఉప ముఖ్యమంత్రి ఈ నెల 28 నుండి మొదటి విడిత 6 వెలు ఇస్తాం తరువాత మళ్ళీ 6 వెలు ఇస్తాం అని చెప్పి మాట తప్పారని పేర్కొన్నారు.మళ్ళీ ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చి ఉపాధి హామీ పథకం లో 100 రోజుల పని పూర్తి చేసిన వారికే ఈపథకం ఇస్తాం అని మళ్ళీ మాట మార్చుతుంది అని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే గ్రామ సభల ద్వార నిరుపేదలను ఎంపిక చేసి సంవత్సరానికి 12 వెలు ఇవ్వాలని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మోతే జై పాల్ రెడ్డి, కొమల్ల గోపాల్ రెడ్డి,మోతే పద్మనాభ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య,మోటురి రవి,కోడారి రవి,భూక్యా వీరన్న,కడారి కుమారస్వామి,జర్పుల వీరన్న,కందుల రాజీ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ బాల్నే తిలక్ మృతి బాధాకరం

టిడబ్ల్యూజేఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజు గౌడ్
ప్రజా గొంతుక ప్రతినిధి31 డిసెంబర్, హనుమకొండ



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో సీనియర్ జర్నలిస్ట్,టి డబ్ల్యూ జె ఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ కోశాధికారి బాల్నే తిలక్ బాబు పిన్న వయసులోనే గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం చాలా బాధాకరమని టిడబ్ల్యూజేఎఫ్, టి డబ్ల్యూ జేఎఫ్ (ఐజేయు) , టి డబ్ల్యూ జే యు (148 ) నాయకులు అన్నారు. మంగళవారం తెల్లవారుజామున శాయంపేట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బాల్నె తిలక్ బాబు ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న వివిధ జర్నలిస్ట్ యూనియన్ కు చెందిన నాయకులు అతనికి శ్రద్ధాంజలి ఘటించారు. తిలక్ గత పది సంవత్సరాలకు పైగా జర్నలిస్టుగా పనిచేస్తున్నారని దురదృష్టావశాత్తు రాత్రి గుండెపోటు వచ్చి మరణించడం అతని కుటుంబానికి తీరనిలోటు... భగవంతుడు అతని ఆత్మకు శాంతి చేకూరాలని అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈరోజు అతనికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజు గౌడ్, టి డబ్ల్యూ జె ఎఫ్ (ఐజ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, టి డబ్ల్యూ జేయు-(148) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఆర్ లెనిన్, సీనియర్ జర్నలిస్టులు సాగర్, డెస్క్ జర్నలిస్టు సోమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆస్తులపై ఏసీబీ తనిఖీలు చేపట్టాలి..

బహుజన స్టూడెంట్అసోసియేషన్ ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 31 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(పాల్వంచ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రెగ్యులర్ డిబిసిడిఓ కాకపోయినప్పటికీ గెజిటెడ్ ఆఫీసర్ లాగా ప్రవర్తిస్తూ సంక్షేమ వసతి గృహాల సమస్యలు పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా వసతి గృహ సంక్షేమ అధికారులను పీల్చిపిప్పి చేస్తున్నారని బహుజన స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ సిహెచ్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖలో క్రీడల పేరుతోటి 6000 రూపాయలు వసతి గృహ సంక్షేమ అధికారుల నుండి వసూలు చేయడం, తెలంగాణ బీసీ కమిషన్ బృందం పర్యాటన పేరుతో 5000 రూపాయలు వసూలు చేయడం, వసతి గృహంలో ఏదైనా సమస్య సంభవించినప్పుడు ఆ సమస్యను ఎత్తిచూపుతూ వసతి గృహ సంక్షేమ అధికారులను భయభ్రాంతులకు, బెదిరింపులకు గురి చేస్తూ అధిక మొత్తంలో వసూలు చేయడం,వసతి గృహంలో ఉంటున్న ప్రతి విద్యార్థి పై ప్రతినెల 50 రూపాయలు కమిషన్ పేరుతో వసూలు చేయడం మరియు డైట్ బిల్స్ పాస్ చేయడానికి ఎక్కువ మొత్తంలో సంక్షేమ అధికారుల నుండి డబ్బులు వసూలు చేయడం, మెమోలు ఇష్యూ చేసినప్పుడు బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయడం, ఆడిటింగ్ పేరుతో 20 వేల రూపాయలు వసూలు చేయడం, జిల్లాలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల విషయం లో ఉద్యోగంలో లేనివారి పేర్లను ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గా గుర్తిస్తు రికార్డులో నమోదు చేసుకొని ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడం, బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు సైతం వసతి గృహ సంక్షేమ అధికారుల నుండి డబ్బులు ఆశించడం జిల్లా డిబిసిడిఓ అవినీతికి అద్దం పట్టినట్లు ఉందని ఆయన అన్నారు . అడుగడుగునా సంపాదనే ప్రధానం అన్న చందంగా ముందుకు సాగుతున్నారని ఇంకా కనబడకుండా అనేక రూపాల్లో వసతి గృ సంక్షేమ అధికారుల నుండి ఎక్కువ మొత్తంలో డబ్బు దండుకుంటున్నారు అని ఆయన ఆరోపించారు. జిల్లా డీబీసీడీవో (ఎఫ్.ఎ.సి. )గా బాధ్యతలు తీసుకుని 18 నెలలే అవుతున్న డిబీసీడీవో సంపాదనకు కొదవ లేదన్నట్లుగా ఉందని ఆయన అన్నారు.జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఉంటూ సంక్షేమ వసతిగృహాల డైట్ బిల్స్ ను దారి మళ్లిస్తు అక్రమంగా సంపాదించడం తగదని గౌరవప్రదమైన బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సీటుకి మచ్చ తేవడం తప్ప మరొకటి లేదని వారు అన్నారు. కావున జిల్లా బీసీ వెల్ఫేర్ సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి విషయాలపై ఏసీబీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆస్తులపై తనిఖీలు చేపట్టాలని అవినీతి రుజువైనట్లయితే చట్ట ప్రకారం జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పై చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, ప్రవీణ్, కుమార్ ,అనిల్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

E-Paper.prajagonthukadigital.net
ప్రజా గొంతుక
బుధవారం 01 జనవరి 2025

# మున్సిపల్ సామాగ్రి అపహరణ కమిషనర్ కు ఫిర్యాదు.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 31/12/24.



గత 11 రోజుల క్రితం కామారెడ్డి మున్సిపాలిటీకి సంబంధించిన లక్షల రూపాయల విలువ గల రాగి, ఇనుప బోరు మోటర్ వస్తువులు,విద్యుత్ మీటర్లు ఇతర మున్సిపల్ సామాగ్రి మరియు వస్తువులను కొంత మంది అక్రమంగా అమ్ముకున్నారని మున్సిపల్ కమిషనర్ కు గతంలో కౌన్సిలర్లు నిట్టు కృష్ణ మోహన్ రావు ముప్పారపు అపర్ణ ఆనంద్,ముదాం ప్రముఖ నవీన్ లు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసి 11 రోజులు అవుతున్న చర్యలుఎందుకు తీసుకోవడం లేదని ఈరోజు కమిషనర్ ను నాయకులు నిట్టు వేణుగోపాల్ రావు కౌన్సిలర్లు నిట్టు కృష్ణ మోహన్ రావు ముప్పారపు అపర్ణ ఆనంద్,ముదాం ప్రముఖ నవీన్ కలిసి నిలదీశారు. ఇప్పటి వరకు పోలీస్ ఫిర్యాదు ఎందుకు చేయలేదని కౌన్సిలర్లు మున్సిపల్ కమీషనర్ ను ప్రశ్నించారు. ఇందుకు కమిషనర్ తాను ఇక్కడకు వచ్చి ఐదు రోజులు అవుతుందని ఈ విషయంపై కలెక్టర్ ను కలిసి చర్యలు తీసుకుంటామని తెలిపారుఈ సందర్భంగా నాయకులు వేణుగోపాల్ రావ్ మాట్లాడుతూ మున్సిపల్ కు సంబంధించిన లక్షల విలువైన సామాగ్రిని కొంత మంది ఇంటి దొంగలే అమ్ముకున్నారని, ఆ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆ విషయంపై కమిషనర్ ను మరొకసారి కలిసినట్టు తెలిపారు. ఈ విషయంపై అమ్ముకున్న దొంగలపై చర్యలు తీసుకునేవరకు ఊరుకోమని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో నూతన సంవత్సర వేడుకల్లో తల్లిదండ్రులు





శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో నూతన సంవత్సర సందర్భంగా పిల్లలకు గ్రీటింగ్ కార్డ్స్ వర్క్ షాప్ జరిగింది. పిల్లలకు బయట నుండి గ్రీటింగ్స్ కార్డ్స్ కొనక్కర్లేకుండా స్నేహితులకైనా బంధువులకైనా పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఇతర కార్యక్రమాలకైనా వారికి అభినందనలు తెలపడానికి పిల్లలే స్వయంగా అభినందనల కాగితాన్ని తయారు చేసే విధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుల లిఖిత పిల్లలకు ఇలా గ్రీటింగ్ కార్డ్స్ మేకింగ్ కోర్స్ పెట్టడం వల్ల వాళ్లలో క్రియేటివిటీ పెరిగి వారి ఆలోచనలు మెరుగుపడతాయని అలాగే వారికి అభినందించడం అలవాటు అవుతుందని మార్కెట్ పై ఆధారపడకుండా వారి సొంత కార్డ్స్ వాళ్లే రూపొందించుకోగలుగుతారని ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ లో నైపుణ్యం వల్ల విద్యార్థుల మానసిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.వినతి ఉష రాజేశ్వరి రేష్మ స్వాతి రమేష్ విద్యార్థులకు చాలా ఓపికగా వాటిని ఎలా తయారు చేయాలో నేర్పించారు. వారిని స్కూల్ ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. నూతన సంవత్సర సందర్భంగా స్కూల్ యాజమాన్యం పిల్లలు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది.ఎగ్జిబిషన్ కి తల్లిదండ్రులు హాజరై పిల్లల్ని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను చాలా బాగా తయారు చేశారు.అని కొని ఆడారు అలానే నూతన సంవత్సర వేడుకలో భాగంగా తల్లిదండ్రులందరూ కలిసి కేక్ ని స్కూల్ ఆవరణలో కట్ చేసి వేడుక చేసుకున్నారు.

# సిపిఐ పార్టీ నిర్మాణానికి బొమ్మగాని ధర్మబిక్షం సేవలు వెలకట్టలేనివి

/సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) 100 వసంతాల సందర్భంగా నల్లగొండలో జరిగే బహిరంగ సభకు బయలుదేరే ముందు చౌటుప్పల్ పట్టణంలోని బొమ్మగాని ధర్మ బిక్షం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బొమ్మగాని ప్రభాకర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక వీరోచిత పోరాటాలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నైజాం నిరంకుశ పాలనకు చరమ గీతం పాడడంలో ధర్మబిక్షం అనేక త్యాగాలు చేసారని అన్నారు. నల్లగొండ జిల్లాలో పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారికి ఇంటి జాగాలు,సాగు భూములు పంపిణీ చేశారని, మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా చట్టసభల్లో ప్రజల సమస్యలపై గలమెత్తుతూ, ప్రజలకు అవసరమైన విషయాల్లో ప్రభుత్వాలకు అర్థవంతంగా సూచనలు చేసేవారని అన్నారు. సిపిఐ పార్టీ నిర్మాణంలో గ్రామ గ్రామాన పార్టీ శాఖలని ఏర్పాటు చేసి పోరాటాలు నిర్వహించారని అన్నారు, గీత పనివారల సంగం ఏర్పాటు చేసి వారి హక్కులకై దేశ వ్యాపితంగ విశ్రుత ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని, ధర్మబిక్షం స్ఫూర్తితో సిపిఐ పార్టీ ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేవిఎల్, గీతా పనివారల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పగిల్లమోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, కొండూరు వెంకటేష్, రొండి నరసింహ, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, నీళ్ల బిక్షపతి, బోయ మంకులు, ఎస్ఏ రహమాన్, కాకి పాండు, గంగనబోయిన నరసింహ, మహేశ్వరం యాదయ్య, పాస్. అశోక , ఉడత రాజు, రేగోటి బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

గత 15 రోజులుగా కొనసాగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కేంద్రం పనులు
త్వరలో ప్రారంభం కానున్న సంతాన నియంత్రణ కేంద్రం ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్‌నగర్ మున్సిపాలిటీలో వీధి కుక్కల సమస్యకు సమాధానం చెప్పే దిశగా కీలక చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ వెల్లడించారు. ఫరూఖ్‌నగర్ శివారులోని డంపింగ్ యార్డ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని మంగళవారం సాయంత్రం కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, నాయకుడు సుధీర్‌తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ, వీధి కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను సమర్థవంతంగా నియంత్రించేందుకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదంతో రూ. 25 లక్షల నిధులతో ఈ నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గత 15 రోజులుగా పనులు కొనసాగుతున్నాయని, త్వరలోనే ఈ కేంద్రం ప్రారంభమవుతుందని చైర్మన్ వెల్లడించారు. ప్రతిరోజూ ఈ నియంత్రణ కేంద్రంలో వీధి కుక్కల సంతాన ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా సమస్యను తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతాయని ఆయన వివరించారు.ఈ చర్యలతో ప్రజలకు వీధి కుక్కల బెడద నుంచి ఉపశమనం లభిస్తుందని, మున్సిపాలిటీ ఈ సమస్యను నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు.

# భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 48 ఆర్టికల్ 48/ఎ అమలు చేయాలి

ప్రజాగొంతుక న్యూస్ /చౌటుప్పల్





అయ్యప్ప దేవాలయంలోతండ శంకరయ్య గౌడ్ – వెంకటమ్మ తండ క్రాంతి కుమార్ గౌడ్ స్వర్గీయ దొనకొండ ఆగయ్య జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని శ్రీమతి అండాలు కుమారులు శివకుమార్ – లత , శ్రీకాంత్ – భార్గవి కూతురు అల్లుడు కావేరి – కరుణకుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించారుఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారుఈ సందర్భంగా అన్నపుతరణ దాతలు మాట్లాడుతూ గోమాతను పూజిద్దాం గోమాతను రక్షించుకుందాం భారతదేశ భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 48 ప్రకారం గోవదా చేయకూడదు ఆర్టికల్ 48/ఎ ప్రకారం మూగజీవులను సంహరించకూడదు దీనికి అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా రాజ్యాంగం అమలయ్యే విధంగా కృషి చేయాలి మరియు విదేశాలకు గో మహంస ఎగుమతులను నిషేధించాలి అలా చేస్తేనే గోవులను రక్షించే అవకాశం ఉంటుంది పూర్వము మనదేశంలో ఒక మనిషికి ఐదు గోవులు ఉండేవి ప్రస్తుతం 100 మందికి ఒక గోవు కూడా లేకుండా పోయింది అందుకనే అనావృష్టి ఏర్పడుతుంది గోవుకు ఒక్క అరటిపండు పెట్టి 100 కోరికలు కోరుకుంటున్నాం మానవులున్నారు అలా చేయకుండా గోవులకు గడ్డి మాత్రమే తమ శక్తిమేర దానం చేయాలి అలా చేస్తే గోవులు నెమరువేసే అవకాశముంటది గోవు నెమార్ వేసుకోవడం ద్వారా గోవు ఆరోగ్యంగా ఉంటుంది అన్నారు గోమాత ఆశీర్వాదం ప్రజలందరీపై ఉండాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్ పెద్దగోని కుంటల శశికాంత్ బొరెం రాజశేఖర్ రెడ్డి గుండెబోయిన అంజయ్య యాదవ్ బొడ్డు రాజేందర్ రెడ్డి పాశం కృష్ణ కొలను స్వామిదాస్ గంట నాగరాజు పాశం సాయికిరణ్ కొలికిపోగు కిరణ్ తూర్పాటి వెంకటేష్ ప్రసాదం అనిల్ చెరుకుపల్లి వేణుమాధవ్ రెడ్డి కౌశిక్ రెడ్డి సుక్క రాంచరణ్ తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.



# గౌరవ డాక్టరేట్ అందుకున్నమహేందర్ నుఘనంగా సన్మానించిన చిలుక నగర్ మాల సంఘం సభ్యులు

ప్రజా గొంతుక. చిలకనగర్ డివిజన్ 31 డిసెంబర్ 2024.

చిలకనగర్ డివిజన్లోని మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహేందర్ మెడికల్ రంగం ప్రజాసేవ లో తను చేసిన కృషికి గుర్తింపుగా ఏషియన్ కళలు పరిశోధన యూనివర్సిటీగౌరవ డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా మాల సంఘం సభ్యులు అందరూ గౌరవ డాక్టరేట్ అందుకున్న అలిబిల్లి మహేందర్ ను సందర్భంగా మాల సంఘం సీనియర్ వ్యక్తులు కొండ్ర.రాములు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బెజ్జం రవి సమక్షంలో శాల్వాతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సంఘం సభ్యులు రామ్ నరసయ్య మాట్లాడుతూమా తరం వారు ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి మీకు ఒక అందమైన రూపం తీసుకొచ్చి ఇవ్వడం జరిగింది. అలాంటి ఈ సంఘం నుండి మహేందర్ కు డాక్టరేట్ రావడం అనేది మమ్మల్ని ఎంతగానో సంతోషపరిచింది. రానున్న రోజుల్లో మహేందర్ లాంటి ఎంతో మంది యువత ముందుండి సంఘాన్ని ముందుకు తీసుకుపోవడంతో పాటు వారి వారి రంగాల్లో ఇంకా ఎంతో ఉన్నతిని సాధించాలని కోరుకుంటున్నాను. మరో సీనియర్ సభ్యులు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం అధ్యక్షునికి గౌరవ డాక్టరేట్ రావడం అనేది మాకు ఎంతనో సంతోషపరిచిందని అన్నారు. ఇంకా ముందు ముందు ఎన్నో ఉన్నత శిఖరాలు ఎదగాలని కోరుకుంటున్నాను అన్నారు. సలహాదారు ఆంజనేయులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మాల సంఘం మరింత ఉన్నతిగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా అన్నారు. సీనియర్లు యువతతో కూడా ఈ మాల సంఘంలో భాగ్య సాయం చేసి మరింత ముందుకు వెళ్లాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామ్ నరసయ్య, దేవుళ్ళ పురుషోత్తం కొంగర రామచంద్రం ,ఆంజనేయులు, ఎం శ్రీనివాస్ ,బెజ్జం రవి, మామిడి పోశయ్య ,సామి, మంచినీళ్ల శ్రీనివాస్ ,మాస దామోదర్ ,మామిడి హరీష్, నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు తప్పని ఇబ్బందులు, స్పందన లేని అధికారులు







మాతృభాష బోధించకపోతే పాఠాలు ఎలా అర్థం అవుతాయో? సబ్జెక్టు టీచర్ లేక విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
ఎఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ డిమాండ్ ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

జిల్లేడు చౌదరిగూడెం: పాఠాలు అర్థం కావడం కోసం ప్రతి రోజు అన్ని సబ్జెక్టులు బోధించాల్సిన అవసరం ఉంది. అయితే, ఒక సబ్జెక్టు టీచర్ లేకుండా, ముఖ్యంగా మాతృభాష తెలుగు బోధించకపోతే విద్యార్థులకు ఏం అర్థం అవుతుందో? ఈ పరిస్థితిలో విద్యార్థులు పరీక్షలలో తప్పిపోతున్నారు.ఎఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ ఈ సమస్యపై స్పందిస్తూ, జిల్లేడు చౌదరిఘూడెం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మొత్తం 356 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే, అక్కడ తెలుగు ఉపాధ్యాయులు లేకపోవడంతో, గుర్రంపల్లి పాఠశాల నుండి వారానికొకసారి తెలుగు బోధించడానికి ఉపాధ్యాయులు వెళ్ళిపోతున్నారు, దీనివల్ల విద్యార్థులు పాఠాలు పూర్తి చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, "డిప్యూటేషన్ పై వెళ్లిన తెలుగు ఉపాధ్యాయురాలు తిరిగి రావాలి" అని పేర్కొన్నారు. ఆ విధంగా, తెలుగు సబ్జెక్టు టీచర్ లేకపోవడం వల్ల విద్యార్థుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.ఆకాష్ నాయక్, సంబంధిత అధికారులు స్పందించకపోతే, "విద్యార్థులతో మరియు తల్లిదండ్రులతో కలిసి మండల కేంద్రంలో ధర్నా చేయవలసి వస్తుందని" హెచ్చరించారు.ఈ సమస్యపై జిల్లా అధికారులకు, మరియు ప్రభుత్వానికి పట్టణ విద్యార్థుల సంక్షేమం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గోపాల్ రెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలకు,యువకులకు మేధావులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, ఈ నూతన సంవత్సరం లో అందరు సుఖ సంతోషాల తో ఆయురు ఆరోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్న అన్నారు, ఈ నూతన సంవత్సరం మిరు తల పెట్టిన ప్రతి పని లో విజయం సాధించాలని కోరుకుంటున్న అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



వెంకటాపురం మండలానికి చెందిన ఆత్మీయులు, సుపరిచితులు కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు కీ??శే?? లు యన్నమల్ల పద్మ ఇటీవల పరమపదించిన సందర్భంగా.నేడు వారింటికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి,మనోధైర్యం కల్పించిన నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజాసేవకులుతెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలో. వెంకటాపురం మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,కుటుంబ సభ్యులు,బంధువులు,ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అఖిలభారత పద్మశాలి సంఘం అనుబంధం

ప్రజా గొంతుక డిసెంబర్ 31 డివిజన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

వార్షికోత్సవ నారాయణగూడ పద్మశాలి భవనం నందు ఈరోజు 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ మరియు8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభ లు గురించి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ కమర్తపుమురళి గారి ఆదేశానుసారం మరియు జనరల్ సెక్రెటరీ మాచర్ల రామచంద్ర రావు గారి ఆదేశానుసారం మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాసు గారు శ్రీ చిలుకూరి అశోక్ గారికి రాష్ట్ర యువజన విభాగ సెక్రటరీగా నియమించడం జరిగింది. నియామక పత్రం కూడా అందజేయడం జరిగింది ఇట్టి నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరందాస్ వేణుగోపాల్ గారు మరియు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పిల్లలమర్రి రవికుమార్ గారు మరి కొంతమంది హాజరవడం జరిగినది. కావున చిలుకూరిఅశోక్ గారు మాట్లాడుతూ పద్మశాలి సమాజం కోసం మరియు రేపు జరగబోయే పద్మశాలి మహాసభలకు పెద్ద మొత్తంలో జన సమీకరణ చేస్తూ తీసుకొస్తానని తెలియజేయడం జరిగినది.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర బీజేపీ గిరిజన మహిళ కన్వీనరు- బానోత్ జ్యోతి నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: (ఎర్రగడ్డ) హైదరాబాద్:డిసెంబర్:31

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,యువకులకు మేధావులకు,మహిళలకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ ఈ నూతన సంవత్సరం లో అందరు సుఖ సంతోషాల తో ఆయురు ఆరోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్న అన్నారు, ఈ నూతన సంవత్సరం మీరు తల పెట్టిన ప్రతి పని లో విజయం సాధించాలని కోరుకుంటున్న అన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఈఎంటి బి కోటేష్. పైలెట్ మధు

హుజూర్నగర్ ప్రజాగొంతుక న్యూస్



మఠంపల్లి మండల 108 సిబ్బంది మంగళవారం మఠంపల్లి ఎస్సై పి బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఎంటి బి కోటేష్. పైలెట్ మధు తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం : డిసెంబర్ :31




జనవరి 2- 2025 గురువారం ఉదయం 10 గంటల నుండి నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా రెడ్క్రాస్సొసైటీ సహకారంతో హాలియా తులసి హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది కావున ప్రతి ఒక్కరూ ఈ రక్త దాన శిబిరం లో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి.స్థలం: సాయిబాబా గుడి పక్కన, సాగర్ రోడ్ హాలియా హాలియా మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త : అత్యాధునిక వసతులతో తులసి హాస్పిటల్ త్వరలో ప్రారభిచాబడును. సాయిబాబా గుడి పక్కన, సాగర్ రోడ్, హాలియాసెల్ నెంబర్ 9441093488,7337557856





# స్థానిక సమరానికి సిద్ధం కండి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరిభూపాలాచారి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

సంస్థాగత పర్వంలో భాగంగా వీరన్నపేట గ్రామంలోని బూత్ నంబర్లు 92, 93లలో బీజేపీ నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరిభూపాలాచారి మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అతను మాట్లాడుతూ, త్వరలో మండల కమిటీలు, జిల్లా కమిటీల ఎన్నికలు పూర్తి చేసి ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పార్టీ ముఖ్య పాత్ర పోషిస్తుందని, అందుకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శివ, మహేష్, శేఖర్, శ్రీశైలం, నరేష్ తదితరులు పాల్గొనగా, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ముందుగా పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మాజీ జెడ్పిటిసి పి. వెంకటరామిరెడ్డి ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్నగర్ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు, తెలంగాణ ఉద్యమకారులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ పేరుపేరునా హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2025 సంవత్సరానికి ఘన స్వాగతం తెలియజేస్తున్నాను.అందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, విజయాలతో నిండిన జీవితం గడపాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ముఖ్యంగా యువత, నూతన సంవత్సర సంబరాలు చేసుకునేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని మనవి చేస్తున్నాను.




# మూడు నెలల నుండి టిఫిన్ సేవలు అనూష రత్న కుమార్ గౌడును సన్మానించిన స్కూల్ బృందం

ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గత మూడు నెలలు నుండి10 వ తరగతి ఉదయం ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. మూడు నెలల నుండి 10 వ తరగతి విద్యార్థులకు టిఫిన్ సేవులు అందించినందుకు, అనూష రత్నకుమార్ గౌడ్ గారిని ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు, సహకారం అందించడం. ఈ పాఠశాల పట్ల వారి అభిమానానికి ధన్యవాదాలు అన్నారు. జనవరి నెల నుండి టిపిని సేవలు అందిస్తానని మాజీ ఎంపీటీసీ రవికుమార్ గారు ముందుకు రావడం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహి నో దిన్, ఈశ్వర్ రెడ్డి, బాలమ్మ, శ్రీధర్, ఇందిరమ్మ, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# వివాహ దినోత్సవ శుభవేళ... అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

అన్నప్రసాద వితరణ గావించిన కేశంపేట మండలం మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని శివమారుతి అయ్యప్ప గీత మందిరంలో ప్రతిరోజూ అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా కొనసాగుతుంది. అయ్యప్ప స్వామిని కఠిన నిష్ఠతో ఆరాధించి, ప్రతినిత్య పూజలు నిర్వహిస్తూ, శబరిమలకు వెళ్లే భక్తులకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఎంతో స్ఫూర్తి దాయకం.ఈ సందర్భంలో, తమ వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేశంపేట మండలం మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ విశేష కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, స్థానిక ప్రజలు, నాయకులు భారీగా పాల్గొన్నారు. తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిలు ఈ సేవా కార్యక్రమం ద్వారా భక్తులందరి ప్రశంసలను పొందారు. ఈ దినోత్సవం వైభవంగా జరగడం అందరి మనసుకు ఆనందాన్ని కలిగించింది.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం, తలకొండపల్లి గ్రామానికి చెందిన సురమోని అలివేలు మరణించగా, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటీసీ ఉప్పల వెంకటేష్ తమ ఉదారతను చాటుకున్నారు.ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి రూ. 3000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ విషయం గ్రామ బీఆర్ఎస్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ లలిత జోతయ్య , సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్, విఠల్, యాదయ్య, పాండు, వెంకటేష్ యాదవ్, మహేష్, శ్రీరాములు వంటి నాయకుల ద్వారా ఆయన దృష్టికి చేరడంతో, తక్షణమే స్పందించి సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంలో ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి పూర్తి సహాయంతో పాటు భవిష్యత్తులో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల తో కలిసి భోజనం చేసిన ఎంఆర్వో హరికృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మండల రెవెన్యూ అధికారి హరికృష్ణ జడ్.పి.హెచ్.ఎస్ లింగోజిగూడెం పాఠశాల లో మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలు తీరు పై పరిశీలన కు వచ్చారు.క్వాలిటీ గురించి మరియు వర్కర్స్ ఏ విధంగా వండుతున్నారు,ఎలాంటి మెనూ పాటిస్తున్నారు.అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. వంటసామాగ్రి ని పరిశీలన చేశారు.మంచిగా వండుతున్నారా? కూరలు బాగున్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చక్కగా వండుతున్నారండి అని సమాధానం చెప్పారు. మధ్యాహ్న భోజన రిజిస్టర్లు, రికార్డులు, విద్యార్థుల హాజరు పరిశీలించారు.అదే విధంగా పాఠశాలల ఆవరణ పరిశుభ్రత, వంటగది ఆవరణ పరిశుభ్రత పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంత పెద్ద గ్రౌండ్లో పిల్లలు చదువుకోవడం పిల్లల యొక్క అదృష్టం అన్నారు. పాఠశాల లో మంచి నీటి వసతి, హ్యాండ్ వాష్ వసతి, వాష్ రూమ్ వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ , ఎమ్మార్వో హరికృష్ణ పిల్లల తో సహా పంక్తి భోజనం చేసి విద్యార్థులను ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. వంట వాళ్ళ యొక్క వేషాధరణ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపినటువంటి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ని మరియు ఉపాధ్యాయులు అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కెఆర్ మాధవ రెడ్డి, పురుషోత్తమా చారి విజయలక్ష్మి, అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. గణేష్ గుప్తా

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో( ఆర్ఆర్ గౌడ్)



రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. గణేష్ గుప్తా 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖశాంతులు నింపాలని, కొత్త ఆశలు, ఆకాంక్షలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని కోరుకుంటున్నానని చెప్పారు.గణేష్ గుప్తా మాట్లాడుతూ, 2025 సంవత్సరం ప్రతి ఒక్కరికీ శుభాలను, కుటుంబాలలో ఆనందాలను నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. "కొత్త ఏడాది సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో మంచి జరగాలని అభిలాషిస్తున్నాను" అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. "ఈ కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లాలని, భగవంతుడు ముఖ్యమంత్రికి మరింత శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.గణేష్ గుప్తా, "రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా ప్రయాణించాలని" ఆకాంక్షించారు.2024లో ఎదురైన అనుభవాలను సానుకూలంగా మల్చుకుని, 2025లో మరింత పట్టుదలతో కృషి చేస్తూ, సవాళ్లను ఎదుర్కొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి ప్రసాద్:



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాల్లో ఈ నూతన సంవత్సరం సుఖశాంతులు నింపాలని కొత్త ఆశలు ఆకాంక్షలతో ఉత్సాహంగా నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని కోరుకుంటున్నాను 2025 సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని ఆకాంక్షిస్తున్నాను ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషిస్తున్నాను కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు ఆశయాలు ఆకాంక్షలతో ముందుకు సాగాలని ఎల్లవేళలా మంచి జరగాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ రాష్ట్రం ప్రగతి పథాన పయనింప జేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కి భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాను 2024లో ఎదురైన అనుభవాలను సానుకూలంగా మల్చుకుని 2025నూతన సంవత్సరంలో మరింత పట్టుదల కృషితో ఎలాంటి సవాళ్లనైనా దీటుగా ఎదుర్కొని విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపు నందించే సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు..

# గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సీఎం కప్ 2024 స్విమ్మింగ్ పోటీలు ....వీక్షించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 31 (ప్రజాగొంతుక):






శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సీఎం కప్ 2024లో భాగంగా నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పోటీలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, తెలంగాణ అసోసియేషన్ స్విమింగ్ సెక్రెటరీ ఉమేష్ లు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో పాటు పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ 2024 క్రీడా పోటీలను నిర్వహిస్తుంది. గ్రామస్థాయి, మండల, జిల్లా స్థాయి పోటీలు పూర్తి కాగా.. డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు జరుగనున్నాయి.పండుగ వాతావరణంలో జరుగనున్నాయని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఈ పోటీల్లో భాగంగా దాదాపు రెండు లక్షల మందికి పైగా క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేశారని, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం, క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం, రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోందని, ఈ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నాయకులు ప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 12 న బీసీ రాజ్యాధికారి సమావేశాన్ని విజయవంతం చేయండి.

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం



బీసీ రాజ్యాధికార సమావేశం పట్టణంలోని శ్రీహర్ష డిగ్రీ కాలేజీలో బీసీ రాజ్యాధికార సమితి మంచిర్యాల జిల్లా ఇన్చార్జి పెట్టం లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ వద్దేపల్లి మనోహర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంచాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బీసీ రాజ్యాధికార సమితిని గ్రామస్థాయి బలోపేతం చేయడం బీసీలు రాజకీయంగా ఎదగడానికి బీసీ రాజాధికార సమితి ఎల్లప్పుడూ తోడ్పడుతున్న అందిస్తుందని రాబోవు స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలను అత్యధికంగా మెజారిటీతో గెలిపించుకొని మన బీసీ సత్త సాటాలని చెప్పడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా,దేశవ్యాప్తంగా బీసీలకు రావాల్సిన హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది అని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలు అత్యధికంగా ఉండి కూడా ఇప్పటివరకు బీసీ ముఖ్యమంత్రి కాలేదని పేర్కొనడం జరిగింది. కావున బిసి రాజ్యాధికార సమితి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కమిటీల నిర్మాణం చేయడం జరుగుతుంది.గ్రామస్థాయి వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రాబోవు ఎన్నికలలో మన బీసీల బలాన్ని చాటి ఈ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి చేయాలని, బీసీ ప్రజలందరూ ముందుకు రావాలని కోరినారు అందుకోసము మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ ప్రజలు, బీసీ మేధావులు విద్యార్థులు మహిళలు అందరూ కదిలి వచ్చి జనవరి 12వ తారీకు ఆదివారం జరుగు బీసీ రాజ్యాధికార సమితి జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరినారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఒక ఆడహాక్ కమిటీని వేయడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ మండలాల నుంచి వచ్చిన బీసీ రాజాధికార సమితి బాధ్యతలు పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో వేముల మల్లేష్, గుమ్మల శ్రీనివాస్, రంగు రాజేశం, జడల మల్లేష్ పిట్టల రవీందర్(చెన్నూర్ ), దేవసాని నాగరాజు, , గరిక చేరాలు (నస్పూర్ ),కోడూరి దుర్గయ్య (వేమన పల్లి ),చిలకని సుదర్శన్ (మందమర్రి ), బండి రాజలింగు (లక్సటిపేట ),గుండు రాజేష్, రాజన్న చారి ముత్యాల రవికుమార్,,యువజన కో కన్వీనర్ పెద్దల్ల చెంద్రకాంత్, యువజన నాయకులు లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గడువు తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి :

నిన్నటి వరకు జిల్లాలో 72 % సర్వే పూర్తి.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)





ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను స్వయంగా నమోదు చేస్తున్న జిల్లా పాలన అధికారి రాహుల్ రాజ్.కుల్చారం మండల పరిధిలో చిన్న ఘన్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేస్తున్న తీరును మంగళవారం జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సర్వే ఇంటింటి కి వెళ్లి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తున్న వివారాలు సంబంధిత డాక్యుమెంట్ల ను సేకరించి మొబైల్ యాప్ ద్వారా అడుగుతున్న అన్ని కాలమ్స్ కరెక్టుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సర్వేలో మూడు ఫోటోలు తీసుకోవడం జరుగుతుంది ఒకటి ఇంటి యజమాని, రెండవది ఇంటిలోపల, మూడవది ఇంటిబయట .సర్వేయర్ సరిగా ఇంటిలోపల ఫొటో సరిగా తీయకపోవడం తో స్వయంగా జిల్లా పాలనాధికారి ఫొటో తీసి వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లాలో ఒక లక్ష 91 వేల దరఖాస్తులు ప్రజాపాలన పెట్టుకోవడం జరిగిందనీ, నిన్నటి వరకు72% శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు.మిగితా 38% గడువు తేదీలోపు పూర్తి చేయాలనీ సంబంధిత ఎంపీడీవో లు, ప్రత్యేక అధికారులు, నిర్దేశం చేసి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సర్వేను సర్వేయర్ లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే చేయాలని, సర్వే చేసేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు తీసుకోవాలని, ఇందిరమ్మ కమిటి సభ్యులు తప్పకుండా ఈ సర్వేలో పాల్గొనాలని, సర్వేకు సంబంధించిన ప్రతి అవసరం ఉన్న డాక్యుమెంట్లను ఇంటి సభ్యులు చూపించి సర్వే సాఫీగా జరిగేందుకు సహకరించాలని అన్నారు.అలాగే మున్సిపాలిటీల్లో కూడా ఈ సర్వే పూర్తి చేయాలనీ ఆదేశించారు.సర్వే అనంతరం ఐదు శాతం ఎంపీడీవో లు మున్సిపల్ కమిషనర్ లు సూపర్ చెక్ చేయడం జరుగుతుందని, సర్వే లో పేరు , వివరాలు, ఫొటో , తదితర సరిగా ఉందా లేదా చెక్ చేసిన తరువాత ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరుగుతుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటి విడతలో, రెండో విడత లో అర్హులు ఎంత మంది ఉన్నారో వారికి ఇందిరమ్మ ఇల్లు మంజురయ్యే అవకాశం ఉంటుందని ఈ సర్వేకు మీరందరూ సహకరించాలని ఆన్నారు.ఇందిరమ్మ కమిటీ పంచాయతీ సెక్రటరీలు గడువులోగా సర్వే పూర్తి చేయాలనీ ఆన్నారు.కుల్చారం మండలం గ్రామాలలో సందర్శించి ఇప్పటి వరకు ఎన్ని నమోదు చేశారని అడిగి తెలుసుకొని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, తొందరపాటుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా నమోదు చేయాలని మోబైల్ యాప్ లో నమోదు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి , ఏమైనా సమస్యలున్నాయా అని కలెక్టరు అడుగగా, యాప్ స్పీడ్ గానే ఉందని, ఫోటోలు సేవ్ అవుతున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. యాప్ లో సమస్యల పరిష్కారానికి జిల్లాస్థాయిలో ఈడియం సందీప్ అడిగి సమస్యలను నివృత్తి చేసుకోవాలన్నారు.కలెక్టర్ వెంట కుల్చారం ఎంపీడీవో కృష్ణవేణి, సర్వేయర్లు , పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ రోజు రోజుకు కొత్త రూపులు చేస్తూ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు.వాట్సప్ గ్రూపులో చొరబడి అడ్మిన్ గా ఉన్న వారిని తొలగించి అడ్మిన్ గా వారు ఉంటూ,గ్రూప్ అందరికీ నమస్కారం హర్ష సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆఫర్ ఇస్తున్నామని పూర్ ఫ్యామిలీ కి చేస్తున్న ఆఫర్ ఇది అని గ్రూపులో ఎంత మంది ఉన్న అంత మందికి ఆఫర్ ఇస్తున్నామని,రూ, 2000 వేలు పే చేసిన వారికి రూ,18,500 వేస్తున్నామని మీరు వేసిన 5 నిమిషాల్లో అమౌంట్ వేస్తామని కావాలి అనే వారు మెసేజ్ చేయండని, డోంట్ మిస్ ఆఫర్ ఎవరు కూడా మిస్ అవకండి 20 మందికి మాత్రమే అని గ్రూపులో ఫేక్ పోస్టులు పెడుతూ,కొత్త పద్దతులలో నేరాలకు పాల్పడుతున్నారని ప్రజలు నమ్మ వద్దని తెలిపారు.ఇలాంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని కరకగూడెం ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

## వరంగల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి ప్రసాద్:



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు ప్రజల జీవితాల్లో నూతన సంవత్సరం సుఖశాంతులు నింపాలన్నారు కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు ఆశయాలు లక్ష్యాలతో ముందుకు సాగాలని అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు గతాన్ని సమీక్షించుకుని బంగారు భవిష్యత్తు నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరియాలని ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరు కుంటున్నా అన్నారు ముఖ్యంగా విద్యార్థులు యువత నూతన లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించేలా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు ఈ సందర్భంగా మరోసారి రాష్ట్ర వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు..

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 31 (ప్రజాగొంతుక):



శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, అధికారులకు, అనాధికారులకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ 2025 ఆంగ్ల నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ? ?ఈ 2025 ఆంగ్ల నూతనసంవత్సర కాలంలో మీరు నిత్యనూతన ఉత్సహం తో, చిరునవ్వుతో ఉండాలని , మీ జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని, మీరు చేయబోయే ప్రతీ కార్యం లో మీకు %ఽ౦% విజయం సిద్ధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ?మీకు? మీ కుటుంబసభ్యులకు 2025 ఆంగ్ల ?నూతన సంవత్సర శుభాకంక్షాలు పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.

## షాద్ నగర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. “ప్రజల జీవితాల్లో ఈ నూతన సంవత్సరం సుఖశాంతులు నింపాలని, ప్రతి ఒక్కరూ సంతోషకరమైన జీవితం గడపాలని” ఆకాంక్షించారు.తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, “కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, గతాన్ని సమీక్షించి బంగారు భవిష్యత్తు నిర్మాణానికి కృషి చేయాలని” పిలుపునిచ్చారు.”విద్యార్థులు, యువత తమకు తగిన లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని” ఆయన సూచించారు. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, నూతన సంవత్సరం అందరికీ ఆశీస్సులు నింపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మరోసారి షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు, వరంగల్ ప్రజలకు తన హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిధి)



మెదక్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## ప్రజలకునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న 13 డివిజన్ కార్పొరేటర్ అనిత యాదగిరి

బోడుప్పల్ డివిజన్, తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాల్లో ఈ నూతన సంవత్సరం సుఖశాంతులు నింపాలని కొత్త ఆశలు ఆకాంక్షలతో ఉత్సాహంగా నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని కోరుకుంటున్నాను 2025 సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ సందర్భంగ అనిత యాదగిరి మాట్లాడుతూ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషిస్తున్నాను కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు ఆశయాలు ఆకాంక్షలతో ముందుకు సాగాలని ఎల్లవేళలా మంచి జరగాలన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్న అన్నారు.2024లో ఎదురైన అనుభవాలను సానుకూలంగా మల్చుకుని 2025నూతన సంవత్సరంలో మరింత పట్టుదల కృషితో ఎలాంటి సవాళ్లనైనా దీటుగా ఎదుర్కొని విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపు నందించే సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు..



## అంగన్వాడీలబ్ధిదారుల కు మరింత సేవలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 31 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,కొత్త సంవత్సరంలో అంగన్వాడీ లబ్ధిదారులకు మరిన్ని సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమ భార్గవి తెలిపారు.మంగళవారం శివంపేట మండల కేంద్రంలో ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష ఆధ్వర్యంలో సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తామన్నారు. గర్భిణీ స్త్రీలకు పోషకమైన ఆహారాన్ని అందిస్తామన్నారు. అంగన్వాడీ టీచర్లు సమయస్ పాలన పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో శివంపేట మండల అంగన్వాడీ సూపర్వైజర్ సంతోష,టీచర్ల బృందం పాల్గొన్నారు.



## ఆహ్లాదానికి నెలవుగా పార్కుల సుందరీకరణలు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 31 (ప్రజాగొంతుక) : ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో మాల్స్?, హాల్స్?కు ప్రత్యాన్మాయంగా ఆహ్లాదాన్ని అందించేలా పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే థీమ్ పార్కులను అధ్భుతంగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేసారు. జోన్ పరిధిలో జడ్‌సీ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాదాపూర్‌లోని కావూరి హిల్స్? పార్కును అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అధ్భుతమైన థీమ్‌లతో రూపొందించిన పార్కులు జోన్‌కే ప్రత్యేకంగా నిలుస్తున్నాయని, వాటి స్ఫూర్తితోనే కాలనీలలోని పార్కులను పూర్తి స్తాయిలో సుందరీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్, చిన్నారులకు ఆట పరికరాలు, పచ్చదనం, ప్రహరీ గోడలపై అందమైన , వ్యాయామానికి స్ఫూర్తినిచ్చే చిత్రాల పేయింటింగ్ చేపడుతున్నామన్నారు. కాలనీలలోని ప్రతి పార్కును సుందరంగా తీర్చిదిద్దటం ద్వారా ఉదయం సాయంత్రం వేళలో కాలనీ వాసులు ఆహ్లాదం కోసం సేద దీరేలా అందుబాటులోకి తీసుకువస్తామని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కావూరి హిల్స్? పార్కులో మరమ్మతు పనులను వేగం పెంచాలని, కాలనీలో ఎస్బీఐ బ్యాంకు సమీపంలో అదనంగా పార్కు అభివృద్ధి కోసం అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న వాటికి తోడు అదనంగా ఏర్పాటుకు అవకాశం ఉన్న చోట తప్పకుండా వాటిని తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కాలనీ సంఘాలు సైతం పార్కుల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని, పరిసరాలు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ మోహన్‌రెడ్డి, ఈఈ కేవీఎస్‌ఎన్ రాజు , నాగిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకంక్షలు సద్దాంహుస్సేన్,ఎంఏ పొలిటికల్ సైన్స్ బిఈడి.

ప్రజా గొంతుక (పాపన్నపేట):



పాపన్నపేట మండల ప్రజలకు శ్రేయోభిలాషులకు,నాకు విద్య నేర్పిన గురువులకు నా యొక్క రాజకీయ గురువులకు గౌరవనీయులు పూజ్యులు మేదావులు మింతులకు శ్రేయోభిలాషులకు సలహాదారులకు అభిమానులకు రైతన్నలకు సకల కులా కోవిందులకు నా మంచిచెడులు ఆలోచన చేసే నా కుటుంబీకులకు పేరు పేరునా హృదయపూర్వక నమస్కారములు మనం 2024 సంవత్సరం చివరి గంటల్లో ఉన్నాము ఈ ఏడాదిలో నాకు ఏం జరిగిన నా మంచికే జరిగింది అని దృఢమైన నమ్మకంతో విశ్వాసంతో మీతో పాటు మీ కష్ట సుఖాలలో నన్ను సంతోష పరచిన వారందరికీ ధన్యవాదాలు చెప్పాలని మీకు తెలియ పరచడం జరుగుతుంది కొత్త సంవత్సరం 2025 కి స్వాగతం పలుకుతూ ఈ సంవత్సరం మీరంతా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యలతో పిల్లాపాపలతో తులతూగుతూ ఉండాలని భవిష్యత్తులో మీ దీవెనలు నా మీద ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ముందుగా 2025 నూతన సంవత్సర శు భాకాంక్షలు సదామీసేవలో మీ సేవకుడు మీ బిడ్డడు మీ మిత్రుడు సద్దాంహుస్సేన్.



## శివంపేట మండల ప్రజలకు ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు.

తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 31:

మెదక్ జిల్లా. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత, బీసీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు,ప్రజలకు ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో మండల ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బండారి గంగాధర్ అన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు జాగ్రత్తగా చేసుకోవాలి

– మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకల సందర్భంగా, “వేడుకలు ఆచరణ పరిమితిలోనే ఉండాలి” అని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ సూచించారు. “ఇంటి పట్టునే కుటుంబ సభ్యులతో సరదాగా గడపడం ఉత్తమమైందని” ఆయన అన్నారు.ప్రయాణాలు, వేగవంతమైన డ్రైవింగ్‌లపై హెచ్చరిక: నరేందర్, పేర్కొన్నట్లు, “మద్యం సేవించి రోడ్లపై వేగంగా వాహనాలు నడపడం, విచ్చలవిడిగా వ్యవహరించడం ప్రమాదకరం” అని గుర్తు చేశారు. గతంలో ఇలాంటి తప్పుడు ప్రవర్తనల కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.కుటుంబంతో సమయం గడపండి:మిత్రులతో విపరీతమైన వేడుకల బదులు, ఇంట్లో కుటుంబ సభ్యులతో నూతన సంవత్సరాన్ని ఆహ్లాదకరంగా గడపడం శ్రేయస్కరం” అని ఆయన సూచించారు. అలాగే, “మనల్ని నమ్ముకున్న కుటుంబ సభ్యుల గురించి ఒక్క నిమిషం ఆలోచించి, జాగ్రత్తగా ప్రవర్తించండి” అని విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సర వేడుకలను ఆనందకరంగా, భద్రతగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దేవేందర్ నగర్ రాజీవ్ నగర్ భవన నిర్మాణ కార్మిక శాఖ అధ్యక్షులు సల్ల నరసింహ.



ప్రజ గొంతుక బోడుప్పల్ డివిజన్
31 డిసెంబర్ 2024

బోడుప్పల్ డివిజన్లోని దేవేందర్ నగర్ కాలనీ రాజీవ్ నగర్ కాలనీ భవన నిర్మాణ కార్మిక శాఖ అధ్యక్షులు చల్ల నరసింహ ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు నూతనసంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజల జీవితాలలో ఈ నూతన సంవత్సరం సుఖశాంతుల ప్రతి ఒక్కరు సంతోషకరమైన జీవితం గడపాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.అదేవిధంగా 2025 సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు ఆశయాలు లక్ష్యాలత ముందుకు సాగాలని ప్రజలందరికీ మంచి కలగాలని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మీరు ఆశించిన అన్ని లక్ష్యాలు సాధించాలని కోరుకుంటున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మల్లేష్ వేణు సతీష్ రాజు తదితరులు పాల్గొనడం జరిగింది




## సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ రోజు రోజుకు కొత్త రూపులు చేస్తూ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు.వాట్సప్ గ్రూపులో చొరబడి అడ్మిన్ గా ఉన్న వారిని తొలగించి అడ్మిన్ గా వారు ఉంటూ,గ్రూప్ అందరికీ నమస్కారం హర్ష సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆఫర్ ఇస్తున్నామని ఫూర్ ఫ్యామిలీ కి చేస్తున్న ఆఫర్ ఇది అని గ్రూపులో ఎంత మంది ఉన్న అంత మందికి ఆఫర్ ఇస్తున్నామని,రూ, 2000 వేలు పే చేసిన వారికి రూ,18,500 వేస్తున్నామని మీరు వేసిన 5 నిమిషాల్లో అమౌంట్ వేస్తామని కావాలి అనే వారు మెసేజ్ చేయండని, డోంట్ మిస్ ఆఫర్ ఎవరు కూడా మిస్ అవకండి 20 మందికి మాత్రమే అని గ్రూపులో ఫేక్ పోస్టులు పెడుతూ,కొత్త పద్ధతులలో నేరాలకు పాల్పడుతున్నారని ప్రజలు నమ్మ వద్దని తెలిపారు.ఇలాంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని కరకగూడెం ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

## పాపన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రశాంత్ రెడ్డి

ప్రజాగొంతుక పాపన్నపేట:



పాపన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పాపన్నపేట మండల సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 13వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లె పాక శంకర్

ప్రజా గొంతుక/బోడుప్పల్ డివిజన్



31 డిసెంబర్ 2024 బోడుప్పల్ డివిజన్లోని ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంవత్సరం కంటే వచ్చే సంవత్సరం మరింత ఉన్నతిగా ఎదగాలని మీ జీవితాల్లో సుఖశాంతులుతెలియజేశారు జీవితం మరింత బాగుండాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు మల్లెపాక శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## ఇందిరమ్మ గృహ సర్వేలో భాగంగా పాతూరు గ్రామపంచాయతీలో పాల్గొన్న మెదక్ జిల్లా డిపిఓ యాదయ్య

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)

ఇందిరమ్మ గృహ సర్వేలో భాగంగా పార్టీ గ్రామపంచాయతీ పరిధిలో డిపిఓ యాదయ్య పాల్గొన్నారుఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

ప్రజాగొంతుక గోపాల్ పేట్:-

మండల కేంద్రంలో రామ్ కాలనీలో మంగళవారం సిబ్బంది నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మునిగళ్ళ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు సర్వే వివరాలను సర్వే జరుగుతున్న సిబ్బందిని అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మునిగళ్ళ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ల పేరుతో దందాలు కొనసాగించారని, ఏ గల్లీల్లో గాని ఒక్క గ్రామంలో పేదవాడికి ఇండ్లు మంజూరు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని సంకల్పంతో పగడ్బందీగా అధికారులతో సర్వే ద్వారా వివరాలు సేకరిస్తున్నారన్నారు. ప్రజా నాయకుడు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్నారని హర్షం వ్యక్తం చేస్తూ ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు అర్హులందరూ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధి పొందేందుకు సర్వే సిబ్బందికి సహకరించి తమ తమ వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయించుకోవాలని ప్రవీణ్ కుమార్ సూచించారు.



## బచ్చన్నపేట మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ,నూతన సంవత్సర శు భాకాంక్షలు

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అల్వాల రమేష్



## హైదరాబాద్ నాంపల్లిలో తెలంగాణ చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య మేడమ్ ను కలవడం జరిగింది. చేనేత సమస్యలపై కలిసి పరిష్కరించాలని కోరడం జరిగింది రాష్ట్ర జాయింట్ కార్యదర్శి గుర్రపు బాలరాజు ప్రచార కార్యదర్శి మంగళపల్లి కృష్ణమూర్తి కలవడం జరిగింది.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

### ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండల కార్యదర్శి దండగుల మురళీ కృష్ణ

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంవిద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని మండల కార్యదర్శి దండగుల మురళీ కృష్ణ అన్నారు.. మంగళ వారం రోజున ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు ..ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి హాజరై స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు.. అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడిందన్నారు విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు... ఈ కార్యక్రమంలో సాగర్, కర్ణాకర్, స్నేహ, నశ్విత, శృతి, అశ్విని, నజ్రిమ్ కీర్తి, భార్గవి, తదితరులు పాల్గొన్నారు...



## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంనూతన సంవత్సరాన్ని (జనవరి 1) పురస్కరించుకుని కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డిటర్ నిడిగొండ శ్రీనివాస్ తెలంగాణ ప్రజలకు, బచ్చన్నపేట మండల ప్రజలకు, రైతులకు శు భాకాంక్షలు తెలిపారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేసిన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ సుంకేటి అన్వేష్ రెడ్డి రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో యువత తమ అభిరుచులు, ఇష్టాయిష్టాలు, సామర్థ్యం మేరకు లక్ష్యాలను నిర్ధారించుకుని, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని, అందరి జీవితాల్లో వెలుగులు నిండాలనిఆకాంక్షించారు.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఎజెండాగా సంక్షేమంలో స్వర్ణయుగం ఆవిష్కరించేందుకు గొప్ప సంకల్పబలంతో కార్యాచరణను అమలుచేస్తున్నదని అన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో క్యాలెండర్ ఆవిష్కరణ








ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా గొంతుక న్యూస్ ఛానల్ యొక్క క్యాలెండర్ ను పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి సామాజికవేత్త బి ఆర్ ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్ లు క్యాలెండర్ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ మీడియాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవడం జరుగుతుందని, అందులో ప్రజా గొంతుక న్యూస్ వెబ్, యూట్యూబ్, ఆన్లైన్ పేపర్ ద్వారా ప్రజలకు సమాచారం తెలియజేసినందుకు వారి యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రానున్న రోజుల్లో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు ప్రభుత్వానికి మరింత సమాచారం తెలిసే విధంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగామాజీ సర్పంచ్ కోనేటి స్వామి, కో ఆప్షన్ మాజీ మెంబర్ షబ్బీర్, ఆజాం, గోవర్ధన్ రెడ్డి, అనిల్ రెడ్డి, బంగారు మహేష్, అశోక్, మంత్రి ఐలయ్య, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి పద్మశాలి సేవ సంఘం బీడీ కాలనీ అధ్యక్షులుగా తడ్కపల్లి విఠోభ

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,గాయత్రి పద్మశాలి సేవ సంఘం బీడీ కాలనీ అధ్యక్షులుగా తడకపల్లి విఠోభ ను ఏకగ్రీవంగా అధ్యక్షులుగా పద్మశాలి సంఘం నాయకులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు పాల్గొని అధ్యక్ష ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా తర్కపల్లి విఠోబా, ఉపాధ్యక్షులుగా ఉదమఱ్రి వెంకటేశం, కార్యదర్శిగా గణపురం ఆనంద్, కోశాధికారిగా కుడికాల సతీష్, తడ్కపల్లి కృష్ణమూర్తి ,జంజరాల కిషన్, మండల నవీన్ ,వల్లాల ఉప్పలయ్య, గడ్డం సుధాకర్, మెర్గు భూమయ్య, మార్త విశ్వనాథం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి కులస్తుల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.






## ఎస్సై చేతుల మీదుగా వీడియో సాంగ్ రిలీజ్...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలం హమారా విలేజెస్ యూట్యూబ్ ఛానల్ బృందం నేడు సమాజంలో యువత గంజాయి పట్ల ఎక్కువ ఆసక్తి చూపడంతో అనారోగ్యాలకు గురవుతున్నారని చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న యువతను ఆధారంగా తీసుకొని గంజాయి మహమ్మారిని తరిమి కొట్టడానికి కొంచమైనా ఈ పాటతో మార్పు చెందుతుందని నమ్మకంతో చిత్రీకరించి పాట రూపకల్పన చేశారు. బచ్చన్నపేట స్థానిక ఎస్సై ఎస్.కె హమీద్ చేతుల మీదుగా వీడియో సాంగ్ రిలీజ్ చేయడం జరిగింది .హమారా విలేజ్ టీం కానుగంటి ఉదయ్ ,కుమార్ కోడూరి కార్తీక్ ,లక్కిరెడ్డి శ్రీకాంత్ ,కోడూరు శ్రీనివాస్ ,రవళి, వెంకటేష్ కిరణ్ శ్రీశైలం ప్రవీణ్ పాల్గొన్నారు.